వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
TGTEL/26/A2635

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 134 | 25-09-2026 | శుక్రవారం | పేజీలు: 8 | వెల: 3/-

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి



- లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్
- ఎస్ఐఆర్‌పై ఈసీలో విభేదాలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపణ
- ఇద్దరు కమిషనర్లు అభ్యంతరం చెప్పారన్న రాహుల్
- 'ఓటు చోరీ'పై కాంగ్రెస్ ప్రశ్నించిన తర్వాతే విభేదాలు
- జ్ఞానేశ్ కుమార్ అప్రూవర్‌గా మారాలని వ్యాఖ్య

2



## డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీల ఇళ్లలో ఏసీబీ సోదాలు

- హైదరాబాద్, జహీరాబాద్‌లో 10 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు
- 8 మంది ఇళ్లలో కీలక పత్రాల స్వాధీనం
- బొమ్మ వెంకటేష్ ఇంట్లో రూ.1.35 కోట్ల అక్రమ నగదు గుర్తింపు
- భారీగా విదేశీ కరెన్సీ స్వాధీనం
- 14 లీటర్ల విదేశీ మద్యం కూడా పట్టివేత
- భీమ్‌రెడ్డితో ఆర్థిక లావాదేవీలపై ఆరా
- సోదాల్లో కీలక ఆధారాలు లభించాయన్న ఏసీబీ

2



## సుప్రీంకోర్టులో దానం నాగేందర్‌కు ఎదురుదెబ్బ

- దానం పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం
- ఎమ్మెల్యే పదవికి దానం అనర్హుడేనని స్పష్టీకరణ
- పార్టీ మారిన తర్వాత మరో పార్టీ నుంచి పోటీపై చేయడంపై అభ్యంతరం
- ఘర్‌వాపసీ చట్టసభ సభ్యులకు వర్తించదని వ్యాఖ్య
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం
- సుప్రీం తీర్పును స్వాగతించిన దానం నాగేందర్
- డీడీ9 వార్తలో తనకు బలముందని దానం వెల్లడి
- సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయమన్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- ఫిరాయింపులపై పోరాటం కొనసాగిస్తామన్న బీజేపీ

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యే పదవికి అనర్హతపై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం డిస్మిస్ చేసింది. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.
దానం నాగేందర్ తొలుత బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మిగతా 2లో..

## రేవంత్‌రెడ్డికి ఆర్యదాన్ మహమ్మద్-2026
# పురస్కారం

- బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డుకు ఎంపిక
- రైతులు, బీసీలు, సామాన్యుల సంక్షేమానికి గుర్తింపుగా పురస్కారం
- ప్రజాస్వామిక విలువలపై నిబద్ధతను ప్రశంసించిన జ్యూరీ
- శుక్రవారం నిలంబూరులో అవార్డు ప్రదానం
- ఆర్యదాన్ మహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా కార్యక్రమం
- దివంగత కాంగ్రెస్ నేత స్మారకార్థం పురస్కారం ఏర్పాటు
- తెలంగాణ పాలనలో చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపు
- 2026 సంవత్సరానికి రేవంత్‌రెడ్డి ఎంపిక
- కేరళలో జరిగే కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం
- ఆర్యదాన్ మహమ్మద్ పేరుతో ఏటా పురస్కారం



**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. ఆర్యదాన్ మహమ్మద్2026 అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును రేవంత్‌రెడ్డికి అందించనున్నారు. శుక్రవారం కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.
తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని ఆయన్ను అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకుల జ్యూరీ వెల్లడించింది. ముఖ్యంగా రైతులు, బీసీలు, సామాన్య పౌరుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను జ్యూరీ ప్రస్తావించింది. ప్రజాస్వామిక విలువలపై సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతను కూడా ప్రశంసించింది.

**రైతులు, బీసీలకు ప్రాధాన్యం**
రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని జ్యూరీ పేర్కొంది. రైతులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తించినట్లు తెలిపింది. బీసీల కోసం చేపట్టిన కార్యక్రమాలు, సామాజిక వర్గాల సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. సామాన్య పౌరులకు ప్రయోజనం కలిగించే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడాన్ని కూడా అవార్డు మిగతా 2లో..




## 22A భూములకు గ్రీన్ సిగ్నల్..

- 22A భూములపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- GHMC, HMDA, DTCP లేఅవుట్లపై ఫోకస్
- పెండింగ్ రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- 22A సమస్యల పరిష్కారానికి హై లెవల్ కమిటీ

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
రాష్ట్రంలో దీర్ఘకాలంగా నలుగుతున్న 22A నిషేధిత భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన ప్రకటన చేసింది. నివాసిత ప్లాట్లు, లేఅవుట్లకు సంబంధించి జీహెచ్ఎంసీ (GHMC), హెచ్ఎమ్‌డీఏ (HMDA) లేదా డీటీసీపీ (DTCP) వంటి ప్రభుత్వ అధీకృత సంస్థల నుంచి అనుమతులు కలిగి ఉంటే.. సదరు భూములు 22A జాబితాలో ఉన్నప్పటికీ వాటి రిజిస్ట్రేషన్లకు అనుమతి మిగతా 2లో..

## సుప్రీం తీర్పు చెంపపెట్టు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గుణపాఠమన్న కేంద్ర మంత్రి
- రెండు పార్టీలూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శ
- దానం నాగేందర్ వ్యవహారంలో బీజేపీ న్యాయపోరాటం

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గుణపాఠమని పేర్కొన్నారు.
దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు మిగతా 2లో..



## ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టులో ఊరట

- ఫ్రీజ్ చేసిన బ్యాంకు ఖాతాల వినియోగానికి అనుమతి
- లావాదేవీలు చేసుకోవచ్చని కోర్టు స్పష్టీకరణ
- ఖాతాల్లోని రూ.3 కోట్ల అన్‌ఫ్రీజ్‌కు నిరాకరణ
- కుటుంబ పోషణకు ఇబ్బందులున్నాయని రవి పిటిషన్
- 8 రోజుల క్రితం న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రవి
- పైరసీ, బెట్టింగ్ యాప్‌ల ప్రచారంపై కేసులు
- గత నవంబర్‌లో అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు
- ఫిబ్రవరిలో బెయిల్ మంజూరు
- రూ.3 కోట్లను వినియోగించుకునేలా ఆదేశించాలని విజ్ఞప్తి
- ఖాతాల వినియోగానికి మాత్రమే కోర్టు అనుమతి



2

## మేము ఎన్నికలకు భయపడం

- పవర్ ప్లాంట్ల పేరుతో బీఆర్ఎస్ అవినీతి: చామల
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌పై బీఆర్ఎస్‌కు చామల కౌంటర్
- కాంగ్రెస్ వచ్చాకే యాదాద్రి ప్లాంట్ పూర్తి వినియోగం
- విద్యుత్ కొనుగోళ్లలో కమీషన్లు దండుకున్నారని ఆరోపణ
- సింగరేణి బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు
- బీఆర్ఎస్ హయాంలో 18 గనులు మూసే పరిస్థితి: చామల

02



## దసరాలోపు పదవుల
# భర్తీ పూర్తి చేసే ఆలోచన

- నామినేటెడ్ పదవుల భర్తీ
- రేపో మాపో అన్నంత దగ్గరికి
- వాయిదా పర్వంతో కేడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి
- దసరా లోపు పదవుల భర్తీ పూర్తి చేసే ఆలోచన?
- ఒకేసారి రెండు మూడు వేల మందికి పదవుల ప్రకటన
- 37 కార్పొరేషన్స్ ఛైర్మన్లలో ఐదురుగికే రెన్యువల్?

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
తెలంగాణలో నామినేటెడ్ పదవు భర్తీ వ్యవహారం కొలిక్కి వచ్చిందా? ఇన్నాళ్లు ఎప్పటికప్పుడు వాయిదా పడుతున్నా...ఇక సమయం లేదు మిత్రమా అంటున్నారా? ఆల్రెడీ లిస్ట్ మొత్తం సిద్ధమైపోయి కేవలం ఢిల్లీ స్టాంప్ కోసం ఎదురు చూస్తోందా? వాయిదాల కారణంగా పెరుగుతున్న అసంతృప్తిని పసిగట్టిన అగ్ర నాయకత్వం ఇక దూ ఫెస్టివల్ అంటోందా? ఇంతకీ భర్తీ ఎప్పుడు?
తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కొలిక్కి వస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల హస్తినకు వెళ్లిన పిసిసి చీఫ్ మహేష్ గౌడ్...ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కొన్ని పదవులకు ఆమోద ముద్ర వేయించినట్టు చెప్పుకుంటున్నారు. భర్తీ విషయమై ఎప్పటికప్పుడు వాయిదా పర్వం నడుస్తున్న క్రమంలో కాంగ్రెస్ కేడర్ బాగా అసంతృప్తితో ఉంది. ఆ సంగతి గ్రహించిన అధిష్టానం వీలైనంత త్వరగా పని పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉందట. అధికారంలో ఉండి కూడా.... పదవులు ఇవ్వకపోవడంతో వృధాగా కాలం గడిచిపోతోందన్న చర్చ పెరుగుతోంది. ఇన్నాళ్లు వాయిదా వేసిన ప్రతిసారి... ఈ నెలాఖరు వరకు అని చెప్పుకుంటూ మిగతా 2లో..



- సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేస్తామన్న కోర్టు
- కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శ
- ఆరు గ్యారంటీల అమలుపై హరీశ్‌రావు ప్రశ్న
- డిప్యూటీ స్పీకర్‌ను ఎందుకు నియమించలేదని నిలదీత
- దానం నాగేందర్ కేసులో సుప్రీం తీర్పు రేవంత్‌కు చెంపపెట్టని వ్యాఖ్య
- పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని డిమాండ్
- రాహుల్‌గాంధీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి
- పార్టీ ఫిరాయింపులపై పోరాటం కొనసాగిస్తామన్న హరీశ్‌రావు

## క్షుద్ర పూజలంటూ తప్పుడు
# ప్రచారం

- కాంగ్రెస్ నేతలపై పరువు నష్టం కేసు వేశాను : హరీశ్ రావు
- మహేశ్‌గౌడ్, అద్దంకి దయాకర్‌పై ఆధారాలతో పిటిషన్

2

## డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీల ఇళ్లలో ఏసీబీ సోదాలు

- హైదరాబాద్, జహీరాబాద్‌లో 10 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు
- 8 మంది ఇళ్లలో కీలక పత్రాల స్వాధీనం
- బొమ్మ వెంకటేష్ ఇంట్లో రూ.1.35 కోట్ల అక్రమ నగదు గుర్తింపు
- భారీగా విదేశీ కరెన్సీ స్వాధీనం
- 14 లీటర్ల విదేశీ మద్యం కూడా పట్టివేత
- భీమ్‌రెడ్డితో ఆర్థిక లావాదేవీలపై ఆరా
- సోదాల్లో కీలక ఆధారాలు లభించాయన్న ఏసీబీ
- అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖకు సమాచారం
- ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసు నమోదు
- అక్రమ ఆస్తుల కేసులో భీమ్‌రెడ్డి అరెస్టు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

అక్రమ ఆస్తుల కేసులో అరెస్టైన డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మంది ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, జహీరాబాద్‌లోని 10 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. భీమ్‌రెడ్డితో ఆర్థిక, ఇతర లావాదేవీలు ఉన్నట్లు అనుమానిస్తున్న వారి ఇళ్లలో ఈ సోదాలు జరిగాయి.

సోదాల్లో పలు కీలక పత్రాలు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. భీమ్‌రెడ్డికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తులో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు.

**రూ.1.35 కోట్ల అక్రమ నగదు**

బొమ్మ వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో రూ.1.35 కోట్ల అక్రమ నగదును గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. నగదుకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

**విదేశీ కరెన్సీ, మద్యం స్వాధీనం**

సోదాల్లో భారీగా విదేశీ కరెన్సీ కూడా లభించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీంతో పాటు సుమారు 14 లీటర్ల విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

అక్రమ మద్యం విషయాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎక్సైజ్ చట్టాల ప్రకారం సంబంధిత పోలీసులు కేసు నమోదు చేస్తారని వెల్లడించారు.

**భీమ్‌రెడ్డి ఆస్తులపై దర్యాప్తు**

డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఆయనతో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహించింది. తాజాగా లభించిన నగదు, పత్రాలు, ఇతర ఆధారాలను దర్యాప్తులో పరిశీలించనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



## రేవంత్‌రెడ్డికి ఆర్యదాన్ మహమ్మద్2026 పురస్కారం

మొదటిపేజీ తరువాయి

ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు తీసుకున్న చర్యలను జ్యూరీ ప్రశంసించింది.

**ప్రజాస్వామిక విలువలపై ప్రశంస**

పాలనా కార్యక్రమాలతో పాటు ప్రజాస్వామిక విలువలపై సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతను జ్యూరీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం, పాలనలో జవాబుదారీతనం వంటి అంశాలపై ఆయన అనుసరిస్తున్న విధానాలను గుర్తించినట్లు తెలిపింది.

**ఆర్యదాన్ మహమ్మద్ పేరుతో అవార్డు**

కేరళకు చెందిన దివంగత సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ మహమ్మద్ స్మారకార్థం ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. ఆయన ప్రజా జీవితాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది విశిష్ట ప్రజాసేవ చేసిన వ్యక్తికి బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును అందిస్తున్నారు.

ఆర్యదాన్ మహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ ఏడాది పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిలంబూరులో శుక్రవారం జరిగే కార్యక్రమంలో రేవంత్‌రెడ్డికి అవార్డును అందించనున్నారు.

**కేరళలో అవార్డు ప్రదానం**

ఆర్యదాన్ మహమ్మద్‌కు నిలంబూరుతో సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. ఆయన ప్రాతినిధ్యం వహించిన ప్రాంతంలోనే స్మారక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ప్రదానం చేయనున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, పాలనా కార్యక్రమాలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. 2026 సంవత్సరానికి రేవంత్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు జ్యూరీ ప్రకటించింది.

## మేము ఎన్నికలకు భయపడం

హైదరాబాద్, (డీడీ9 వార్త):

పవర్ ప్లాంట్ల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి చేశారని, ఇప్పుడు అదే థర్మల్ పవర్ ప్లాంట్ల వద్దకు వెళ్లి గగ్గోలు పెడుతున్నారని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు నాణ్యమైన బొగ్గు సరఫరాకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సరైన చర్యలు తీసుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చామన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో కమీషన్లు దండుకున్నారని, సింగరేణిలో కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులను బీఆర్ఎస్ హయాంలో ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టారు..18 గనులు మూతపడే పరిస్థితి బీఆర్ఎస్ హయాంలో వచ్చిందని ఎంపీ చామల విమర్శించారు. కాళేశ్వరం పరిస్థితి లాగానే థర్మల్ పవర్ ప్లాంట్ల పరిస్థితి ఉందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెరిగిందన్నారు.

కొత్త గనులు సింగరేణికి వచ్చే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.. సింగరేణిలో బొగ్గు 90 శాతం రాష్ట్రానికి వాడుతున్నామని, దాదాపు 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గులో 36 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంలోని విద్యుత్ అవసరాలకు వాడుతున్నామని కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ నేతల ఫైల్స్ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని, బీఆర్ఎస్ హయాంలో సింగరేణికి 35 వేల కోట్ల బకాయిలు పెట్టారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాగ్ బుక్ లు చెక్ చేస్తే విద్యుత్ సప్లై రైతులకు 12 గంటలు కనీసం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. థర్మల్ పవర్ ప్లాంట్లను రాష్ట్రంలో నిర్వీర్యం చేశారని, ఫామ్ హౌస్ లు కట్టుకోవడం పైనే బీఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టారని ఆయన మండిపడ్డారు. విద్యుత్‌లో దోపిడీకి జగదీష్ రెడ్డి కారణమని, తెలంగాణ సమాజాన్ని బీఆర్ఎస్ పక్కదారి పట్టిస్తోందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వర్షాలు పడకుండా రైతులు ఇబ్బంది పడాలని కేటీఆర్ మొక్కులు మొక్కుతున్నారని ఆయన ఆరోపించారు.

**మేము ఎన్నికలకు భయపడం**

దానం నాగేందర్ అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ప్రతి సందర్భంలో కోర్టులు జోక్యం చేసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుండా చేసినప్పుడు ఇలాంటి తీర్పులు వస్తే సంతోషం వ్యక్తం చేసే వాళ్ళమన్నారు. లోక్ సభలో, రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీలను బీజేపీలో చేర్చుకున్నారని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాము ఎన్నికలకు భయపడం, గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని, కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రెఫరెండం అన్నా కూడా ప్రజలు తమ పార్టీని గెలిపించారని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పై కోపం వస్తే తాను సీఎం కావాలని కేటీఆర్ కలలు కంటున్నారన్నారు.

# సుప్రీంకోర్టులో దానం నాగేందర్‌కు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి

తరపున సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా కొనసాగుతూ మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడంపై వివాదం ఏర్పడింది.

ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజ్యాంగపరమైన నిషేధం ఏదీ లేదని ఆయన వాదించారు.

గతంలో బిహార్‌కు చెందిన మహాచంద్రప్రసాద్ కేసులో ఇచ్చిన తీర్పును మాత్రమే ఆధారంగా చేసుకుని తనను అనర్హుడిగా ప్రకటించడం సరికాదని దానం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు అంగీకరించలేదు. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

**డీడీ9 వార్తలో తేల్చుకుంటా**

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. సుప్రీంకోర్టులో న్యాయపరంగా పోరాడటంలో తప్పులేదన్నారు. పదో షెడ్యూల్ ప్రకారం తనకు ఊరట లభిస్తుందని భావించానని చెప్పారు. అయితే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. తాను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటానన్నారు.

డీడీ9 వార్తలో తనకు బలం ఉందని దానం చెప్పారు. తాను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు సేవ చేశానన్నారు. తన గురించి ప్రజలను అడిగితే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. ఖైరతాబాద్‌లో తాను గతంలో మూడుసార్లు గెలిచానని గుర్తుచేశారు.

ఉప ఎన్నికపై సీఎం స్పష్టత ఇస్తారని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే ఇక్కడా పునరావృతమవుతాయని అన్నారు. ఖైరతాబాద్ తనకు బలమైన నియోజకవర్గమని చెప్పారు. కలిసి పనిచేస్తామని, తప్పకుండా గెలుస్తామని దానం పేర్కొన్నారు.

**బీజేపీ పోరాటాం ఫలించింది**

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విజయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం కీలక పరిణామమని పేర్కొన్నారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని ఏలేటి అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఫిరాయింపులను ప్రోత్సహించడం సరికాదని విమర్శించారు.



పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని ఏలేటి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న రాజ్యాంగపరమైన నిర్ణయాలపై కోర్టుల్లో, క్షేత్రస్థాయిలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

**ఉప ఎన్నికకు మార్గం**

సుప్రీంకోర్టు దానం నాగేందర్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. హైకోర్టు తీర్పు ప్రకారం దానం ఎమ్మెల్యే పదవికి అనర్హుడయ్యారు. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి తదుపరి ఎన్నికపై ఎన్నికల సంఘం ప్రక్రియ కీలకం కానుంది.

## క్షుద్ర పూజలంటూ తప్పుడు ప్రచారం

- కాంగ్రెస్ నేతలపై పరువు నష్టం కేసు వేశాను : హరీశ్ రావు
- మహేశ్‌గౌడ్, అద్దంకి దయాకర్‌పై ఆధారాలతో పిటిషన్
- సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేస్తామన్న కోర్టు
- కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శ
- ఆరు గ్యారంటీల అమలుపై హరీశ్‌రావు ప్రశ్న
- డిప్యూటీ స్పీకర్‌ను ఎందుకు నియమించలేదని నిలదీత
- దానం నాగేందర్ కేసులో సుప్రీం తీర్పు రేవంత్‌కు చెంపపెట్టని వ్యాఖ్య
- పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని డిమాండ్
- రాహుల్‌గాంధీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి
- పార్టీ ఫిరాయింపులపై పోరాటం కొనసాగిస్తామన్న హరీశ్‌రావు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

తనపై కాంగ్రెస్ నేతలు క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ వ్యవహారంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై ఆధారాలతో పరువు నష్టం కేసు దాఖలు చేసినట్లు తెలిపారు. గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు వద్ద ఆయన మాట్లాడారు.

తన పిటిషన్‌ను కోర్టు అనుమతించిందని హరీశ్‌రావు చెప్పారు. సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తామని కోర్టు స్పష్టం చేసిందన్నారు. తనపై అసత్య ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా పోరాడుతానని తెలిపారు.

**డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపణ**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ నియామకం ఇప్పటివరకు జరగలేదని ఆరోపించారు. సభా హక్కుల ఉల్లంఘనపై నోటీసు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**దానం కేసుపై రేవంత్‌కు చెంపపెట్టు**

దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు కీలకమన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దానం నాగేందర్‌కు ఎదురైన పరిణామం మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకూ ఎదురవుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అయినా పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనువిప్పు కలగాలని వ్యాఖ్యానించారు.

**రాహుల్‌గాంధీని ప్రశ్నించిన హరీశ్‌రావు**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం మాట్లాడుతున్నారని హరీశ్‌రావు అన్నారు. మరి తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఆయన వైఖరి ఏమిటని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించాలని రాహుల్‌గాంధీని డిమాండ్ చేశారు.

**స్పీకర్‌పై ఆరోపణలు**

పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రయత్నించారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అబద్ధాలు ప్రచారం చేయడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు.తనపై మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ భవిష్యత్తులోనూ అసత్య ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని హరీశ్‌రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలని డిమాండ్ చేశారు.

## ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టులో ఊరట

- ఫ్రీజ్ చేసిన బ్యాంకు ఖాతాల వినియోగానికి అనుమతి
- లావాదేవీలు చేసుకోవచ్చని కోర్టు స్పష్టీకరణ
- ఖాతాల్లోని రూ.3 కోట్ల అన్‌ఫ్రీజ్‌కు నిరాకరణ
- కుటుంబ పోషణకు ఇబ్బందులున్నాయని రవి పిటిషన్
- 8 రోజుల క్రితం న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రవి
- పైరసీ, బెట్టింగ్ యాప్‌ల ప్రచారంపై కేసులు
- గత నవంబర్‌లో అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు
- ఫిబ్రవరిలో బెయిల్ మంజూరు
- రూ.3 కోట్లను వినియోగించుకునేలా ఆదేశించాలని విజ్ఞప్తి
- ఖాతాల వినియోగానికి మాత్రమే కోర్టు అనుమతి

హైదరాబాద్, (డీడీ9 వార్త):

ఐబొమ్మ ఇమ్మడి రవికి నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. పోలీసులు ఫ్రీజ్ చేసిన బ్యాంకు ఖాతాలను రవి తన సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించుకోవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. అయితే ఆ ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్ల నగదును అన్‌ఫ్రీజ్ చేసేందుకు మాత్రం కోర్టు నిరాకరించింది.

ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నానని పేర్కొంటూ ఇమ్మడి రవి 8 రోజుల క్రితం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తన బ్యాంకు ఖాతాల్లో పోలీసులు ఫ్రీజ్ చేసిన రూ.3 కోట్లను వినియోగించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరాడు. అయితే నగదును అన్‌ఫ్రీజ్ చేయాలన్న అభ్యర్థనను కోర్టు అంగీకరించలేదు.

బ్యాంకు ఖాతాలను మాత్రం ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఖాతాల్లోని నగదుపై ప్రస్తుతానికి ఎలాంటి హక్కు వినియోగించుకునే అవకాశం లేదని కోర్టు నిర్ణయించింది.ఇమ్మడి రవిపై పైరసీకి పాల్పడి సినిమా పరిశ్రమకు భారీగా నష్టం కలిగించారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసి కోట్ల రూపాయలు సంపాదించారన్న ఆరోపణలపై హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసులో పోలీసులు గత నవంబర్‌లో ఇమ్మడి రవిని అరెస్టు చేశారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో బెయిల్ లభించింది. అరెస్టు సమయంలో అతడి బ్యాంకు ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేశారు.

ఆ ఖాతాల్లోని రూ.3 కోట్లను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరుతూ ఇమ్మడి రవి తాజాగా కోర్టును ఆశ్రయించాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నాడు. అయితే కోర్టు ఖాతాల వినియోగానికి మాత్రమే అనుమతించింది. రూ.3 కోట్లను అన్‌ఫ్రీజ్ చేసేందుకు నిరాకరించింది.

## దసరాలోపు పదవుల భర్తీ పూర్తి చేసే ఆలోచన

మొదటిపేజీ తరువాయి

వస్తున్నారు పీసీసీ అధ్యక్షుడు.

ఇక మీదట ఇలాంటి స్టేట్మెంట్స్‌తో కాలం వెళ్ళదీయడం కష్టమైన పనిగానే కనిపిస్తోంది. దీంతో... దసరా లోపు పదవుల్ని భర్తీ చేయాలన్న ఆలోచనకు పార్టీ పెద్దలు వచ్చినట్టు తెలుస్తోంది. వివిధ సంస్థల డైరెక్టర్స్ నియామకం, కార్పొరేషన్ చైర్మన్స్ ఎంపిక కోసం ఇప్పటికే కొంత కసరత్తు జరిగింది. నియోజకవర్గాల వారీగా పేర్లు తీసుకుని లిస్ట్ సిద్ధం చేశారట. ఆ రకంగా ఒకే సారి.. రెండు.. మూడు వేల మంది పార్టీ నాయకులకు పదవులు ఇచ్చి పండగ వాతావరణం కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

సాధారణంగా పార్టీలో పదవుల భర్తీ వ్యవహారాన్ని PCC చీఫ్ మహేష్ గౌడ్... సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ పర్యవేక్షిస్తారు. ఈ క్రమంలో ఇప్పటికే అన్ని నియోజకవర్గాల నుంచి ఆశావహుల జాబితా సిద్ధంగా ఉంది కాబట్టి...త్వరలోనే ఢిల్లీకి వెళ్ళి ఆమోదముద్ర వేయించే పనిలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే... పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తల్లో ఇచ్చిన 37 కార్పొరేషన్ల ఛైర్మన్స్ పదవీ కాలం ముగిసింది. వీరిలో కొందరికి రెన్యువల్ చేయాల్సి ఉంది. ఆ రెన్యువల్ జాబితాపై కూడా వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. మహా... అయితే వాళ్ళలో ఐదుగురికి మించి తిరిగి ఇవ్వకపోవచ్చని అంటున్నారు. ఏది ఏమైనా.... అన్నిటినీ కలిపి ఒకేసారి అతి త్వరలోనే లిస్ట్ విడుదల చేయవచ్చంటున్నారు. సో... కాంగ్రెస్ లీడర్స్..... దూ ఫెస్టివల్.

## సుప్రీం తీర్పు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి

ఫిరాయింపుల రాజకీయాలకు స్పష్టమైన సందేశమని కిషన్‌రెడ్డి అన్నారు. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలో చేరడం, ఆ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం ప్రజా తీర్పును గౌరవించకపోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారని పేర్కొన్నారు.

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని భాజపా న్యాయపోరాటం చేసిందని కిషన్‌రెడ్డి తెలిపారు. దానం ఎమ్మెల్యే పదవికి అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందన్నారు. దానం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిందని చెప్పారు.

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుని మంత్రులను చేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లో చేర్చుకుని ఆ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహించడం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటిని వ్యతిరేకించడం రెండు పార్టీల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

ప్రజా తీర్పును తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మార్చుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను రెండు పార్టీలు రాజకీయ సంస్కృతిగా మార్చాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ఈ విధానానికి హెచ్చరిక అని పేర్కొన్నారు.దానం నాగేందర్ అనర్హతతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికలో ప్రజలు తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం వస్తుందన్నారు. ఫిరాయింపు రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెబుతారని చెప్పారు.ఖైరతాబాద్ ఉప ఎన్నికలో భాజపా ఘన విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రెండు పార్టీల ఫిరాయింపు రాజకీయాలకు ప్రజలు సమాధానం చెబుతారని అన్నారు.దానం నాగేందర్ తొలుత బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు.

## 22A భూములకు గ్రీన్ సిగ్నల్..

మొదటిపేజీ తరువాయి

ఇస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జారీ చేసిన ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

లక్షలాది మందికి లభించిన అపార ఊరట

ొభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్లాట్ల యజమానులకు, సామాన్య గృహ వినియోగదారులకు అపారమైన ఊరట లభించింది. గతంలో నిబంధనల ప్రకారం మున్సిపల్, పట్టణాభివృద్ధి సంస్థల నుంచి అనుమతులు పొంది ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆయా సర్వే నంబర్లు 22A నిషేధిత జాబితాలో ఉండటం వల్ల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. తమ సొంత ఆస్తులను అమ్ముకోలేక, ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయలేక తీవ్ర మానసిక, ఆర్థిక వేదన అనుభవిస్తున్న బాధితులకు ప్రభుత్వ కొత్త ఆదేశాలు కొండంత ఉపశమనాన్ని ఇచ్చాయి.

**తక్షణమే అమల్లోకి ఆదేశాలు.. వేగవంతం కానున్న రిజిస్ట్రేషన్లు**

ప్రభుత్వ తాజా నిర్ణయంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిలిచిపోయిన వేలాది ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మార్గం సుగమమైంది. చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు (Approved Layout Plans) కలిగిన భూయజమానులు ఇకపై ఎలాంటి చట్టపరమైన ఆటంకాలు లేకుండా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ రంగానికి నూతనోత్తేజం కలగడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా రిజిస్ట్రేషన్ చార్జీల రూపంలో గణనీయమైన రాబడి సమకూరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ప్రభుత్వ భూముల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్లా..?

- **అధికారుల మౌనం వీడాలి, అక్రమ కనెక్షన్ వెంటనే తొలగించాలి..**
- **లేకుంటే భారీ ఆందోళనకు దిగుతాం..**
- **తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి :రేగ గణేష్..**

**సెప్టెంబర్ 24డిడి9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని తుడుందెబ్బ (ఆదివాసి హక్కుల పోరాట సమితి) రాష్ట్ర కార్యదర్శి రేగ గణేష్ అన్నారు. ప్రభుత్వ భూములకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంపై విద్యుత్, రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో వెంకటాపురం విద్యుత్ ఏడి బి. ఉమారావును కలిసి, అక్రమంగా పొందిన త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్‌ను వెంటనే తొలగించాలని ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా రేగ గణేష్ మాట్లాడుతూ.. మరికల (జెడ్) రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 9 వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ప్రభుత్వ భూములపై హక్కులు పొందే పరిస్థితి లేదని పేర్కొన్నారు.
ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే చట్టవిరుద్ధమైనప్పుడు, తప్పుడు ధ్రువపత్రాలతో విద్యుత్ శాఖను తప్పుదోవ పట్టించి కనెక్షన్ పొందినట్లయితే దానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసే ప్రక్రియపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని అన్నారు.
రెవెన్యూ అధికారులపై వచ్చిన ఆరోపణలను కూడా ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని రేగ గణేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
అక్రమ విద్యుత్ కనెక్షన్‌ను తొలగించడంలో అధికారులు విఫలమైతే తుడుందెబ్బ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రేగ గణేష్ హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ, చట్టాల అమలులో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పూనెం మునేశ్వరరావు, పాయం కృష్ణ, పూనెం చంటి తదితరులు పాల్గొన్నారు.




## గుండాలలో గణపయ్యకు ఘన వీడ్కోలు

- **భక్తజన సందోహం మధ్య వైభవంగా నిమజ్జనోత్సవం**
- **డోలు చప్పుళ్లు.. యువత నృత్యాలతో మార్మోగిన గుండాల**
- **రూ.40 వేలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న చెన్నా రాంబాబు**



**సెప్టెంబర్ 24 గుండాల (డిడి 9 వార్త).**

గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో వినాయక నిమజ్జనోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు, నైవేద్యాలు అందుకున్న బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. గుండాల మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయం వద్ద ప్రతిష్ఠించిన గణేశుడి విగ్రహాన్ని ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక ఊరచెరువులో నిమజ్జనం చేశారు.

**భక్తజన సందోహం మధ్య వైభవంగా నిమజ్జనోత్సవం**

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గణేశుడి విగ్రహంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహిస్తూ భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఊరేగింపు మార్గంలో భక్తుల సందడి నెలకొనగా, గణపయ్య నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

**డోలు చప్పుళ్లు.. యువత నృత్యాలతో మార్మోగిన గుండాల**

డోలు చప్పుళ్లు, యువత నృత్యాలు, భక్తుల కేరింతలతో గుండాల మండల కేంద్రం ఉత్సాహభరితంగా మారింది. యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొనగా, భక్తులు రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పలుచోట్ల టపాసులు కాల్చడంతో పండుగ వాతావరణం నెలకొంది. గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ భక్తులు చేసిన నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు.

**రూ.40 వేలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న చెన్నా రాంబాబు**

గణపయ్య చేతిలో అలంకరించిన లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలం ఉత్సాహంగా సాగింది. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపగా, చెన్నా రాంబాబు రూ.40 వేలు వెచ్చించి లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలం కార్యక్రమం భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని పొందడం శుభప్రదంగా భావిస్తూ భక్తులు వేలంలో పాల్గొన్నారు.

**ఊరచెరువులో నిమజ్జనం**

ఊరేగింపు అనంతరం గణేశుడి విగ్రహాన్ని స్థానిక ఊరచెరువు వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామాల్లో సుఖశాంతులు, సుభిక్షం నెలకొనాలని భక్తులు ప్రార్థించారు. తొమ్మిది రోజులపాటు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంతో ముగిశాయి.

## నిత్యకల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

- **భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం**

**భద్రాచలం టౌన్ , సెప్టెంబరు 24 డీ డీ 9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- **లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**
- **ఎస్ఐఆర్‌పై ఈసీలో విభేదాలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపణ**
- **ఇద్దరు కమిషనర్లు అభ్యంతరం చెప్పారన్న రాహుల్**
- **'ఓటు చోరీ'పై కాంగ్రెస్ ప్రశ్నించిన తర్వాతే విభేదాలు**
- **జ్ఞానేశ్ కుమార్ అప్రూవర్‌గా మారాలని వ్యాఖ్య**
- **దేశ ప్రయోజనాల కోసం ఇది అవసరమని వెల్లడి**
- **సీఈసీ ఎంపికపై ప్రధాని, హోంమంత్రిపై విమర్శలు**
- **ప్రస్తుత గందరగోళానికి జ్ఞానేశ్ కుమారే కారణమని ఆరోపణ**
- **ఎన్నికల్లో గెలిచిన ఎంపీల చట్టాలపై సంచలన వ్యాఖ్య**
- **ఢిల్లీలో మీడియా సమావేశంలో లోక్‌సభలో విపక్ష నేత**
- **ఎన్నికల వ్యవస్థపై పోరాటం**

**కొనసాగిస్తామన్న రాహుల్**

**ఢిల్లీ, (డీడీ9 వార్త):**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) విషయంలో ఎన్నికల సంఘంలో విభేదాలు ఉన్నట్లు వచ్చిన వార్తలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రస్తుత గందరగోళానికి జ్ఞానేశ్ కుమారే కారణమని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు చెబుతున్నారని రాహుల్ ఆరోపించారు.
ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' తాజాగా వెల్లడించింది. సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు అంశాలపై అధికారికంగా అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. 10 నెలల్లో కనీసం 14 సార్లు వారు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిపింది.
అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను మరో కోణంలో వివరించింది. గత 10 నెలల్లో ఈసీ తీసుకున్న నిర్ణయాలు ఏకగ్రీవంగానే ఉన్నాయని పేర్కొంది. కొన్ని అంతర్గత నోట్లను మాత్రమే చూపించడం వల్ల మొత్తం ప్రక్రియలోని మరో కోణం కనిపించకుండా పోతుందని తెలిపింది.
ఈ నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. మహారాష్ట్ర, హరియాణాలో 'ఓటు చోరీ' జరిగిందని కాంగ్రెస్ ప్రశ్నించిన తర్వాతే ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆయన ఆరోపించారు.
జ్ఞానేశ్ కుమార్ అప్రూవర్‌గా మారాలని రాహుల్ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన నిజాలు బయటపెట్టాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.
జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎంపిక చేశారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల సంఘంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఆయన్ను ఎంపిక చేసిన వారే బాధ్యత తీసుకోవాలని అన్నారు.
ఓటర్ల జాబితా సవరణ విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఓటు చోరీ' ద్వారా ఎంపీలుగా గెలిచిన వారు తీసుకొచ్చే చట్టాలు చెల్లవని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఎస్ఐఆర్ విషయంలో ఈసీలో తలెత్తిన అంతర్గత అభ్యంతరాలు ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం తన నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈసీలోని అంతర్గత వ్యవహారాలపై అధికారికంగా మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

# ఆయిల్ పామ్ రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర నిర్ణయం

- **రైతులను ఆయిల్ పామ్ వైపు ప్రోత్సహిస్తూ.. అదే రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధానాలు ఎందుకు?**
- **దిగుమతి సుంకం తగ్గింపుతో దేశీయ ఆయిల్ పామ్ రైతులకు ధరలపై ఒత్తిడి పడే అవకాశం**
- **రాష్ట్రం 44 శాతం దిగుమతి సుంకం కోరుతుంటే.. కేంద్రం 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గించింది**
- **కేంద్ర నిర్ణయం ఆయిల్ పామ్ రైతుల్లో అనిశ్చితిని పెంచే అవకాశం**
- **దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్రం తక్షణమే పునరాలోచించాలి**
- **రైతులను ఆయిల్ పామ్ వైపు మళ్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు**
- **రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు కేంద్ర దిగుమతి సుంకం తగ్గింపు ప్రతికూలంగా మారే అవకాశం**

**అశ్వరావుపేట:సెప్టెంబర్ 23 (డిడి 9 వార్త)**

ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముడి పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయంపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు దేశంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని, రైతులను ఈ పంట వైపు మళ్లించాలని రాష్ట్రాలకు సూచిస్తూ.. మరోవైపు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై సుంకాన్ని తగ్గించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని మంత్రి మండిపడ్డారు.
"రైతును ఆయిల్ పామ్ సాగు చేయమని ప్రోత్సహిస్తారు.. కానీ రైతు పండించిన గెలలకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితులను మాత్రం కేంద్రం దెబ్బతీస్తోంది. ఒక చేత్తో రైతును ఆయిల్ పామ్ వైపు నడిపిస్తూ.. మరో చేత్తో దిగుమతి సుంకం తగ్గించి విదేశీ పామాయిల్‌కు మార్కెట్‌ను సులభతరం చేయడం ఏ విధమైన రైతు అనుకూల విధానం?" అని మంత్రి ప్రశ్నించారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో క్రూడ్ పామ్ ఆయిల్‌పై మొత్తం దిగుమతి సుంకం 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గింది. దీంతో దిగుమతి చేసుకునే పామాయిల్‌కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్ పామ్ గెలల ధరలపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.
"తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి దిగుమతి సుంకాన్ని పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయం. రైతులకు ధర భరోసా కల్పించాల్సిన సమయంలో విదేశీ దిగుమతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కేంద్రం ఎవరికి ప్రయోజనం కల్పించాలనుకుంటోంది?" అని తుమ్మల ప్రశ్నించారు.
ఆయిల్ పామ్ అనేది సాధారణంగా ఒక సీజన్‌లో పండించి విక్రయించే పంట కాదని, రైతు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టి, నీరు, ఎరువులు, నిర్వహణ ఖర్చులు భరిస్తూ సాగు చేసే దీర్ఘకాలిక పంట అని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పంటకు మార్కెట్ ధరపై విధానపరమైన స్థిరత్వం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.
"ఈరోజు మొక్క నాటిన రైతు రేపే పంట అమ్మడు. సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టిన తర్వాత మార్కెట్ విధానాలను మార్చేస్తే నష్టపోయేది రైతే. రైతుకు ధర భరోసా ఇవ్వకుండా, దిగుమతులకు తలుపులు మరింత విస్తరించడం రైతు ప్రయోజనాలకు విరుద్ధం" అని మంత్రి స్పష్టం చేశారు.
తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున విస్తరిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకుపైగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని, దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు.
రైతులను ఆయిల్ పామ్ వైపు మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీలు, నాట్ల విస్తరణ, డ్రిప్ ఇరిగేషన్, మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, రిఫైనరీలు వంటి అనేక చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు.



కేంద్ర ప్రభుత్వం కూడా NMEOOP ద్వారా దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచి, వంట నూనెల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రకటించింది.
"కేంద్రం ప్రకటించే లక్ష్యాలు ఒకలా.. అమలు చేసే విధానాలు మరోలా ఉంటే రైతు ఎలా నమ్మకం పెంచుకుంటాడు? ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం రాష్ట్రాలు, రైతులు పెట్టుబడులు పెట్టిన తర్వాత దిగుమతి సుంకం వంటి కీలక విధానాలను మార్చడం వల్ల రైతుల్లో నమ్మకం దెబ్బతింటుంది" అని తుమ్మల అన్నారు.
ఆయిల్ పామ్ రైతుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన తాజా ఆయిల్ పామ్ గెలలకు (FFB) టన్నుకు రూ.25,000 కనీస హామీ ధర కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో FFB ధర ప్రభుత్వం నిర్ణయించే విధానం ప్రకారం అమలవుతోందని, రైతులకు మరింత స్థిరమైన ధర భరోసా అవసరమని పేర్కొన్నారు.
"రైతు ఆదాయం పెంచుతామని చెప్పే కేంద్ర ప్రభుత్వం ముందుగా రైతు పండించిన పంటకు ధర భరోసా కల్పించాలి. విదేశీ దిగుమతులపై ఆధారపడే విధానాన్ని ప్రోత్సహిస్తూ దేశీయ రైతు ఉత్పత్తికి ధర లేకుండా చేయడం ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికే విరుద్ధం" అని మంత్రి అన్నారు.
భారత్ తన వంట నూనెల అవసరాల్లో పెద్ద భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటున్న నేపథ్యంలో, దేశీయ ఆయిల్ పామ్ సాగును బలోపేతం చేయడం కేవలం రైతు సంక్షేమానికే కాకుండా దేశ ఆహార, వ్యవసాయ భద్రతకు కూడా కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ తన వెజిటబుల్ ఆయిల్ అవసరాల్లో సుమారు మూడింట రెండొంతులు దిగుమతులపై ఆధారపడుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.
"ఆత్మనిర్భర్ భారత్ అంటే విదేశీ దిగుమతులపై ఆధారపడటం కాదు.. దేశ రైతు ఉత్పత్తి చేసే నూనెను పెంచడం. రైతును బలోపేతం చేయకుండా దిగుమతులను చౌక చేయడం ద్వారా దేశం ఆత్మనిర్భర్ కాదు. దేశీయ రైతు నిలబడితేనే దేశం నిలబడుతుంది" అని తుమ్మల స్పష్టం చేశారు.
తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్రం సహకరించాల్సింది పోయి, రైతుల్లో అనిశ్చితి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. "తెలంగాణ రైతులు నమ్మకంతో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చారు. ఆ నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రైతు ప్రయోజనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ పడదు. కేంద్రం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించే విధానాన్ని తీసుకురావాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.
దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని తక్షణమే పునఃసమీక్షించాలని, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు ధర భరోసా కల్పించేలా కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, లేని పక్షంలో FFBలకు టన్నుకు రూ.25,000 కనీస హామీ ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి సబ్ స్టేషన్ ల మంజూరు.

- **నియోజకవర్గానికి మరో నాలుగు నూతన సబ్ స్టేషన్ లు.**
- **13 కోట్ల 51 లక్షల 59 వేల రూపాయల తో సబ్ స్టేషన్ లు.**
- **రైతులకు సమృద్ధిగా కరెంటు అందించడమే లక్ష్యం.**
- **రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి సెప్టెంబర్ 25:**

విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి నియోజకవర్గంలో మరో నాలుగు 33/11 కెవి సబ్ స్టేషన్ ల నూతన నిర్మాణం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తెలిపారు. నియోజకవర్గంలోని రైతులకు ప్రజలకు సమృద్ధిగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా 13 కోట్ల 51 లక్షల 59 వేల రూపాయలతో నాలుగు సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాజు పల్లి లో రెండు కోట్ల 44 లక్షల 83 వేల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామని అలాగే సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో రెండు కోట్ల 47 లక్షల 56 వేల రూపాయలతో, ఓదెల మండలం రూప్ నారాయణపేట లో నాలుగు కోట్ల 14 లక్షల 90 వేల



రూపాయలతో, ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో నాలుగు కోట్ల 44 లక్షల 30 వేల రూపాయలతో సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపట్టి నిరంతరం విద్యుత్ అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి విద్యుత్ కోతలు ఉండవద్దని లక్ష్యంతోనే కోట్లాది రూపాయలతో నిర్మాణాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రానున్న వేసవికాలం వరకు పూర్తిస్థాయిలో సబ్ స్టేషన్ లు అందుబాటులోకి వస్తాయన్నారు. సబ్ స్టేషన్ లను అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క, లతోపాటు జిల్లా మంత్రి శ్రీధర్ బాబులకు ధన్యవాదాలు తెలిపారు.

## పోషకాహార పోటీపరీక్ష

**కన్నాయిగూడెం: సెప్టెంబర్ 24 (డిడి9 వార్త )**

కన్నాయిగూడెం మండలంలో గల దేవదుల గ్రామం లోనీ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం, శిశు సంరక్షణ పద్ధతులపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఐ సి డి సి ఎస్ సూపర్ వైజర్ పుష్పావతి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకులు, కమ్యూనిటీ సభ్యులతో పోషకాహారం మరియు తగిన శిశు సంరక్షణ పద్ధతులపై తల్లులకు 1000రోజులు గర్భం దాలిచ్చిన దగ్గర నుండి బిడ్డపుట్టిన రెండు సంవత్సరాల వరుకు వేయి రోజులు పాటు ఫోషకలు కలిగినఆహారం తీసుకోవడం వలన రక్తహీనతను తగ్గించవచ్చు అన్ని అవగాహనకలిపించడంజరిగింది
పోషకాహారం మరియు సమతుల్య ఆహారంపై క్విజ్ ద్వారా పిల్లల వయస్సుకు అనుగుణమైన ఆహారపు అలవాట్లపై తల్లులను ప్రశ్నలతో అడిగి తెలుసుకోవడం
తల్లిపాలు, అనుబంధ ఆహారంపై ముఖ్య సందేశాలను పంచుకోవడం పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత ఆహారం తీసుకొనేటపుడు చేతులు శుభ్రంగా సబ్బు తో కడుకోవాలి,శిశు సంరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది.స్థానికంగ గ్రామాలలో లభించే పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు రాగులు, జొన్నలు మినుములు పెసరాలు వీటితో పిల్లల ఆహార పదార్థాల తయారు చేసి పెట్టవచ్చు అన్ని చెప్పడం జరిగింది బయట జంక్ ఫుడ్ తినడం వలన పిల్లలలో వచ్చే వ్యాధుల గురించి గురించి చెప్పడం క్విజ్ ద్వారా పిల్లలయొక్క పోషణగురించి తల్లులకు బలోపేతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, తల్లిదండ్రులు, సంరక్షకులు, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొనడం జరిగింది



# గ్రామాలభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా పనిచేయాలి!!

- గ్రామసభల తీర్మానాలమేర కే అభివృద్ధి పనులు,,,
- తాగునీరు, రహదారులు, ఉపాధి హామీపనులపైప్రత్యే క దృష్టి,,,,
- సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో అందాలి,,,
- మంగపేట మండలఅభివృద్ధియె లక్షంగ పనిచేయలె,,
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మహిళా,శిశుసంక్షేమశాఖ మంత్రిసీతక్క,,,

**ఏటూరునాగారంక్రైం ,,,డి డి 9వార్త,,సెప్టెం,24**

గ్రామాల్లో ప్రజల అవసరాల ను గుర్తించి ప్రణాళికాబ ద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణనీటి సరఫరా,మహి ళా,శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మంగపేట మండల కేంద్రం లోని రైతువేది కలోనిర్వహిం చిన కార్యక్రమంలో మండల పరిధికి చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కుల ను మంత్రి సీతక్క పంపిణీ చేశారు.అనంతరం మండల స్థాయి అధికారులతో నిర్వ హించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథ కాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి,గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, పంచాయతీ నిధుల వినియోగంపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి తీర్మానాలు చేయాలని సూచించారు. పనుల అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రజల సమక్షంలో నిర్ణయిం చాలని, చేపట్టిన పనుల వివరాలను గ్రామసభలకు తెలియజేయాలని ఆదేశిం చారు.ప్రజలకు అత్యవ సరమైన పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.తాగునీటి ట్యాంకు ల మరమ్మతులు, పైపులైన్ల ఏర్పాటు, ఇతర తాగునీటి పనులను వేగంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడా లన్నారు. మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి తాగునీటి సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు ఉపయోగపడే పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు వాగులపై చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలు, భూగర్భ జలాల పెంపునకు బోరుబావుల వద్ద ఇంకుడు



గుంతలు నిర్మించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాన్ని కన్నతల్లిలా భావించి పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి సూచించారు. గ్రామాల్లోని ప్రతి సమస్యపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికతోపాటు గ్రామాభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను పారదర్శకంగా రూపొందిం చాలని ఆదేశించారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలు పేద కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పి స్తున్నాయని మంత్రి తెలి పారు.అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని శుక్రవారం నుంచి చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. రేషన్ కార్డులు లేని అర్హులకు దరఖాస్తు విధానంపై అవ గాహ న కల్పించాలని సూచించె పింఛన్ దరఖాస్తులను త్వర గా పరిశీలించి ఉన్నతాధికా రులకు పంపాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందే లా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ మండల ప్రత్యేక అధికారి డీపీవో వెంకయ్య, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, కర్ల అరుణ,తహశీల్దా తోట రవీందర్, ఎంపీడీవో బద్రు, వివిధ గ్రామాల పం చాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికా రులు,హాజరైనారు,





# గణనాథునికి ఘనంగా వీడ్కోలు...

- భక్తిశ్రద్ధలతో ముగిసిన నవరాత్రి ఉత్సవాలు
- కోలాటాలు,నృత్యాలతో కన్నుల పండుగగా గణనాథుని శోభాయాత్ర

**బోనకల్,సెప్టెంబర్ 24,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలోని జగ్గయ్యపేట రోడ్డులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు గణనాథునికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, నైవేద్యాలు, హారతులతో ఉత్సవాలను నిర్వహించిన నిర్వాహకులు చివరి రోజున గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు.

**తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు**

వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన గణనాథునికి తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, అలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు.

ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తులకు వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొనడంతో జగ్గయ్యపేట రోడ్డులో తొమ్మిది రోజుల పాటు సందడి నెలకొంది.

**అంగరంగ వైభవంగా నిమజ్జన శోభాయాత్ర**

బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుని ప్రతిమను ఉంచి బోనకల్ గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.

శోభాయాత్రలో యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు సైతం పెద్ద సంఖ్యలో హాజరై కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామ పురవీధులు మార్మోగాయి. భక్తులు గణనాథునికి తుది వీడ్కోలు పలుకుతూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భక్తులకు ప్రసాదాల పంపిణీ**

శోభాయాత్ర సందర్భంగా శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**ఉత్సవ కమిటీ సభ్యుల ప్రత్యేక కృషి**

ఉత్సవాల నిర్వహణలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించారు. పూజా కార్యక్రమాలు, అలంకరణలు, ప్రసాదాల పంపిణీతో పాటు నిమజ్జన శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు సభ్యులు కృషి చేశారు. యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.





ఈ కార్యక్రమంలో కలవల వెంకట సుబ్బారావు, కలవల బాబు, ఇమ్మడిశెట్టి రాము, అమరేసి సాయికుమార్, రామారావు మేస్త్రి, కృష్ణ మేస్త్రి, బంధం దుర్గారావు, ఎలక్ట్రీషన్ సాయి, గంగాధరి కృష్ణ, పాండురంగారావు, నరేందర్, ఫ్యాన్సీ షాప్ సాయి, బ్రహ్మంజనేయులు, కూడుపుగంటి కృష్ణ, కోణతాలపల్లి నాగేశ్వరరావు, జిత్ కుమార్ తదితరులతో పాటు మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

- ఎడతెరిపిలేని వర్షా లతో జనజీవనం అస్తవ్యస్తం
- పొంగిపొర్లుతున్న డ్రైనజీలు
- నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి
- భారీ వర్షా లతో భద్రాచలం డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 24 డీ డీ 9 వార్త:**

గత మూడు రోజులుగా భద్రాచలంను ముసురువాన చుట్టేసింది. దీంతో జనజీవనం అస్వ్యస్తంగా తయారైంది. బుధ, గురువారాల్లో ఎడతెరిపి లేకుండా ముసురు వర్షం కురుస్తుండటంతో జనజీవనంకు ఇబ్బందికరంగా మారింది. కాలనీల్లో ఉన్న డ్రైనేజీలన్ని పొంగిపొర్లుతున్నాయి. దీంతో మురుగునీరంతా రోడ్లపైకి వస్తంది. గురువారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున భద్రాచలం డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను పూర్తిగా నివారించాలని తెలిపారు. చెరువులు, కుంటలు, కాలువలు, వాగులు, నదులు, ఇతర నీటి వనరుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దన్నారు. చేపలు పట్టడం, ఈత కొట్టడం, స్నానం చేయడం తదితర అవసరాల కోసం నీటిలోకి దిగడం పూర్తిగా నివారించాలని సూచించారు. పిల్లలు నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు, కాజ్ వేలు, నీరు ప్రవహించే రహదారుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు జారీ చేసే సూచనలు, ఆదేశాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, భారీ వర్షాలు, ఈదురు గాలుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని సబ్ కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి.

**మణుగూరు. సెప్టెంబర్ 24(డి డి 9వార్త)**

తుఫాన్ ప్రభావంతో పినపాక నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని తెలిపారు.ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

"ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలి" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.



# సర్పంచ్ ఆదేశాలే బేఖాతరు... కార్యదర్శి పర్యవేక్షణ ఎక్కడ?

- మల్టీపర్పస్ వర్కర్లు ఇష్టారాజ్యం
- పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం!

**చొప్పకట్లపాలెం, సెప్టెంబర్ 24,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం 10వ వార్డు బీసీ కాలనీలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా గాడితప్పింది. సైడ్ కాల్వల్లో చెత్త, ప్లాస్టిక్ పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో వర్షాలకు ఇళ్ల ముందుకు చేరుతోంది. దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా సమస్యను పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.మల్టీపర్పస్ వర్కర్లు ఒకరు విధులకు వస్తే మరొకరు సెలవు పెడుతూ పనులను నిర్లక్ష్యం చేస్తున్నా, వారిపై పర్యవేక్షణ లేకపోవడంపై కార్యదర్శి తీరుపై గ్రామస్తులు మండిపడుతున్నారు. సర్పంచ్ ఆదేశాలను సైతం వర్కర్లు లెక్కచేయకపోవడం పంచాయతీ పరిపాలన తీరుకు అద్దం పడుతోందని విమర్శిస్తున్నారు.వర్కర్లు అందుబాటులో లేకపోతే సర్పంచ్‌తో మాట్లాడి బయటి కూలీలతో పనులు చేయిస్తామని కార్యదర్శి చెప్పడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని గ్రామస్తులు అంటున్నారు.పంచాయతీ సిబ్బందితోనే పారిశుధ్య పనులు సక్రమంగా చేయించాల్సిన బాధ్యత కార్యదర్శిపై ఉన్నా, సమస్యను పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ తీరుపై పరిశీలన చేయడంతో పాటు,కాల్వల్లో పూడికను తొలగించి పారిశుధ్య సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





## వంతెన కూలిన ఘటనపై ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు,రూ. 5 కోట్ల నిధులతో పాములేరు వాగుపై నూతన వంతెన నిర్మాణం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....

**అశ్వారావుపేట:సెప్టెంబర్24 (డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ *ఎమ్మెల్యే జారే ఆదినారాయణ * ఈ రోజు ములకలపల్లి మండలం కంపగూడెం శివారులో కూలిపోయిన పాములేరు వాగు వంతెన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రవాణా కష్టాలను తీర్చేందుకు త్వరలోనే రూ. 5 కోట్ల నిధులతో నూతన వంతెన నిర్మాణాన్ని చేపడుతున్నామని స్పష్టం చేశారు. అనంతరం వంతెన కూలిపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు చేపడుతున్న ప్రత్యామ్నాయ మార్గాలపై ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ విశ్వనాథ్, ఎస్సై మధు ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్ కుమార్ తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పాల్వంచ వైపు వెళ్లే భారీ వాహనాలను సత్తుపల్లి మీదుగా దారి మళ్లించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్లు, ద్విచక్ర వాహనాలను మాదారం, అన్నపురెడ్డిపల్లి, బుగ్గపాడు మీదుగా దమ్మపేటకు వెళ్లేలా, అదే విధంగా దమ్మపేట నుంచి వచ్చే వాహనాలను కంపగూడెం అడ్డరోడ్డు, తిమ్మంపేట, బూర్గంపాడు మీదుగా పాల్వంచకు చేరుకునేలా దారి మళ్లింపు ఏర్పాట్లు చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా వ్యవస్థను పునరుద్ధరించే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆయా మండలాల అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు జహీర్, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి,మాజీ సర్పంచ్ కారం సుధీర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్ , సురభి రాజేష్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## వర్షా లతో ఆళ్లపాడు గ్రామంలో ఇళ్లలోకి వరద నీరు

- గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్ సుధాకర్..
- ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు...

**బోనకల్,సెప్టెంబర్ 24,(డీడీ9 వార్త):**

తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఆళ్లపాడు గ్రామంలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తహసీల్దార్ చల్లూరి సుధాకర్,ఆర్ఐ స్వామినేని నరసింహారావు గురువారం గ్రామాన్ని సందర్శించారు. బాధితులు, గ్రామస్తులు ఇళ్లలోకి నీరు చేరిన పరిస్థితిని తహసీల్దార్‌కు వివరించారు.

వెంటనే స్పందించిన తహసీల్దార్ సుధాకర్ ఆర్అండ్‌బీ అధికారులకు ఫోన్ చేసి రోడ్డుకు పైపులు ఏర్పాటు చేసి వరద నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తుఫాను ప్రభావంతో గ్రామానికి ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పారా వెంకట మోహన్‌రావు, సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు.

వరద నీటి ప్రవాహం వల్ల ప్రమాదం జరగకుండా గ్రామస్తులు రోడ్డుకు గాడి కొట్టడంతో కొంత ముప్పు తప్పింది.ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం గ్రామానికి వచ్చి పైపులు ఏర్పాటు చేస్తారని తహసీల్దార్ గ్రామస్తులకు తెలిపారు.



## ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే పాయం.. ఎల్ఓసీ ద్వారా రూ.2.20 లక్షల వైద్య సాయం..

- **సంతోషంతో ఎమ్మెల్యే పాయం కు కృతజ్ఞతలు తెలిపిన అరవింద్ కుటుంబం.**

**మణుగూరు. సెప్టెంబర్ 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన మద్దెల అరవింద్‌కు చేతికి సంబంధించిన ఆపరేషన్ అవసరం కాగా, నిజామ్స్ హాస్పిటల్‌లో చికిత్సకు సుమారు రూ.2,20,000 ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అరవింద్ కుటుంబానికి సహాయం అందించాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెంచల రాము ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు.

విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ఓసీ) ద్వారా రూ.2,20,000 ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేశారు. దీంతో అరవింద్‌కు అవసరమైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

ఆపరేషన్ విజయవంతం కావడంతో సంతోషించిన అరవింద్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన వైద్య చికిత్సకు ఆర్థికంగా అండగా నిలిచి, ఆపరేషన్‌కు అవసరమైన సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అరవింద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో స్పందించి వైద్య చికిత్సకు అవసరమైన సహాయం అందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సేవాభావాన్ని అభినందించారు. పేద, నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడిశెట్టి ఖాదర్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, నాయకులు కోడి అశోక్, భూపాల పట్నం సర్పంచ్ భవతి, తదితరులు పాల్గొన్నారు.



## రాపిడో ఆటోలో దొరికిన రూ.23,340 నగదు, బంగారు ఉంగరాలు అప్పగింత

- **నిజాయితీ చాటుకున్న కాత్యాయినిని అభినందించిన పట్టణ పోలీసులు**

**భద్రాచలం, సెప్టెంబరు 24 డిడి9 వార్త**

రాపిడో ఆటోలో ప్రయాణిస్తూ ఓ మహిళ పోగొట్టుకున్న హ్యాండ్‌బ్యాగ్‌ను గుర్తించి పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్న సీతారాంనగర్ కాలనీకి చెందిన చుండుపల్లి కాత్యాయినిని భద్రాచలం పట్టణ పోలీసులు అభినందించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. ఓ మహిళ రాపిడో ఆటోలో ప్రయాణించే సమయంలో తన హ్యాండ్‌బ్యాగ్‌ను ఆటోలోనే పొరపాటున మరిచిపోయింది. అనంతరం అదే రాపిడో ఆటోలో కాత్యాయిని ప్రయాణిస్తుండగా, ఆమె కాళ్ల సమీపంలో హ్యాండ్‌బ్యాగ్ కనిపించింది. దాన్ని తెరిచి చూడకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు.

హ్యాండ్‌బ్యాగ్‌లో రూ.23,340 నగదుతో పాటు రెండు బంగారు ఉంగరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాపిడో ఆటో వివరాల ఆధారంగా బ్యాగ్ పోగొట్టుకున్న మహిళను గుర్తించి, పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు.

సీఐ నాగరాజు సమక్షంలో పోలీసుల సమక్షంలో కాత్యాయిని చేతుల మీదుగా పోగొట్టుకున్న హ్యాండ్‌బ్యాగ్‌ను బాధితురాలు నవ్యకు అందజేశారు. విలువైన నగదు, బంగారు ఆభరణాలు దొరికినప్పటికీ వాటిని స్వార్థానికి వినియోగించకుండా పోలీసులకు అప్పగించిన కాత్యాయిని నిజాయితీని పట్టణ పోలీసులు అభినందించారు.



## పీడియాట్రిక్స్ పీజీ సీట్లపై ఎన్ ఎంసీ తనిఖీ

**భద్రాచలం టౌన్, సెప్టెంబరు 24 డీ డీ 9 వార్త**

భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో పీడియాట్రిక్స్ విభాగానికి ప్రతిపాదించిన నాలుగు పీజీ సీట్లకు సంబంధించి గురువారం జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీ నిర్వహించింది. చెన్నై ప్రభుత్వ కిల్ పాక్ మెడికల్ కాలేజీకి చెందిన పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎజిలరసు రామలింగం తనిఖీ అధికారి గా ఆస్పత్రిలోని వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది, బోధనా వసతులు, వైద్య పరికరాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పీజీ వైద్య విద్యార్థులకు అవసరమైన బోధనా సౌకర్యాలు, క్లినికల్ సేవలు, మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖరరెడ్డి పర్యవేక్షణలో తనిఖీ ప్రక్రియ కొనసాగింది. భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల్లో నాలుగు చొప్పున మొత్తం 12 పీజీ సీట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించారు. ఇందులో భాగంగా మూడు విభాగాల్లోనూ ఎన్ఎంసీ తనిఖీలు పూర్తయ్యాయి. పీజీ సీట్లకు అనుమతులు లభిస్తే భద్రాచలం ప్రాంతంతో పాటు ఏజెన్సీ పరిధిలోని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందడంతోపాటు వైద్య విద్యకు కూడా ప్రాధాన్యం పెరగనుంది. తనిఖీలో పిల్లల వైద్యులు డాక్టర్ విజయరావు, డాక్టర్ క్రాపా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉట్టిపడేలా మల్లూరు దేవస్థానం అభివృద్ధి ఉండాలి..!

- **సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ గుట్ట ప్రగతి**
- **ఆలయ విశిష్టత, స్వామివారి గొప్పతనం ప్రతిబింబించేలా మాస్టర్‌ప్లాన్**
- **భక్తులకు మెరుగైన సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి**
- **అటవీశాఖ డీఎఫ్ఓ సమక్షంలో అభివృద్ధి పనులపై సమీక్ష**
- **రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని మండపం విస్తరణకు ప్రాధాన్యం: మంత్రి సీతక్క**

**మంగపేట/ఏటూరునాగారం, క్రైం, డి డి 9 వార్త, సెప్టెంబర్ 24**





ములుగు జిల్లా లోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ,క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మల్లూరు క్షేత్రాన్ని భవిష్యత్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.గురువారం మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామివారిని మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్‌ప్లాన్,చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్,దేవాదాయశాఖ అధికారులు,అటవీశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**మల్లూరు సహజసిద్ధంగానే ఉండాలి..!**

మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు,వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి,సహజ జలవనరులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో అరుదైన ప్రకృతి సంపద అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఇలాంటి ప్రకృతి సంపదను కొత్తగా సృష్టించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని అన్నారు. ఆలయ అభివృద్ధి పేరుతో సహజ వాతావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల వల్ల స్థానికులకు,ప్రకృతికి ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**స్వామివారి విశిష్టత ఉట్టిపడేలా మాస్టర్‌ప్లాన్..!**

మల్లూరు క్షేత్ర చరిత్ర, పురాణ నేపథ్యం,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామివారి విశిష్టతను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని మంత్రి సూచించారు.క్షేత్ర గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన శిల్పాలు,విగ్రహాలు,ఆధ్యాత్మికత ఉట్టిపడే నిర్మాణాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మల్లూరు క్షేత్ర ప్రత్యేకతను కాపాడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించే విధంగా అభివృద్ధి ప్రణాళిక ఉండాలని తెలిపారు.

**సౌకర్యాలతో మల్లూరు ఆధ్యాత్మిక కేంద్రంగా..!**

భవిష్యత్‌లో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాగునీరు, పారిశుద్ధ్యం,విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల పార్కింగ్,రాకపోకలకు అనువైన మార్గాలు తదితర మౌలిక సదుపాయాలకు మాస్టర్‌ప్లాన్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సీతక్క సూచించారు.భక్తుల సౌకర్యార్థం వసతి గదులు,కళ్యాణ మండపం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

**గోశాలకు భూమిపూజ.....**

అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆలయ ఈఓ వీరస్వామి, తహసీల్దార్ రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో టిబిజికెఎస్ ధర్నా

- **సింగరేణికి రావాల్సిన రూ.52 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.**
- **గత ఆర్థిక సంవత్సరం వాస్తవ లాభాలను ప్రకటించాలి – కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..**
- **ఏరియా TBGKS వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు. సెప్టెంబర్ 24(డి డి 9వార్త)**

సింగరేణి సంస్థకు రావాల్సిన సుమారు రూ.52 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గడిచిన ఆర్థిక సంవత్సరం సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని, జెన్‌కోకు నాసిరకం బొగ్గు సరఫరా వల్ల విద్యుత్ ఉత్పత్తికి విఘాతం ఏర్పడి సుమారు రూ.2,900 కోట్ల ప్రజాధనం నష్టపోయిందన్న అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో TBGKS నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేశారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన దిశానిర్దేశం, టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం విషయంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సింగరేణి కార్మికులకు సంక్షేమ పథకాలు, హక్కులు, సౌకర్యాలు కల్పించడంలో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.

"కేసీఆర్ పాలనలో సింగరేణిని సిరుల గనిగా తీర్చిదిద్దితే, నేటి కాంగ్రెస్ పాలనలో సంస్థను ఆర్థికంగా, పరిపాలనాపరంగా అస్తవ్యస్త పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నారని" ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థకు సంబంధించిన బకాయిల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించి, సంస్థకు రావాల్సిన మొత్తాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడటంతో పాటు కార్మిక సంక్షేమం, యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, భవిష్యత్ విస్తరణ వంటి అంశాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు.

**లాభాలపై స్పష్టత ఇవ్వాలి**

గడిచిన ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలకు పైగా గడిచినా సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను, కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటాను స్పష్టంగా ప్రకటించకపోవడంపై కార్మికుల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

సంస్థ వాస్తవ ఆర్థిక పరిస్థితిని కార్మికులకు పారదర్శకంగా వెల్లడించాలని, లాభాల వాటాపై వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**నాసిరకం బొగ్గు అంశంపై విచారణ చేయాలి**

తెలంగాణ జెన్‌కో విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బొగ్గు నాణ్యతపై కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలని ఆయన కోరారు.

2025-26లో నాసిరకం బొగ్గు కారణంగా జెన్‌కోకు సుమారు 4,338 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి నష్టం, సుమారు రూ.2,900 కోట్ల మేర ఆర్థిక నష్టం జరిగిందని తెలంగాణ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ అధికారులు పేర్కొన్నట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.

ఈ అంశంపై సింగరేణి, జెన్‌కో కలిసి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని, బొగ్గు నాణ్యత, సరఫరా విధానం, విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం వంటి అంశాలపై పారదర్శకంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

"సింగరేణి కార్మికుల కష్టంతో ఉత్పత్తి అవుతున్న బొగ్గు, తెలంగాణ విద్యుత్ అవసరాలకు ప్రధాన ఆధారం. సంస్థకు నష్టం కలిగించే ఏ అంశమైనా ప్రభుత్వం తక్షణమే సరిదిద్దాలి. కార్మికుల ప్రయోజనాలతో పాటు ప్రజాధనాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, సింగరేణి ఆర్థిక పరిస్థితిపై స్పష్టత ఇవ్వకుండా ముందుకు సాగడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం టిబిజికెయస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, కమటం పరమేష్, కోటేశ్వరరావు, రాజేష్, రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# వాయుగుండం ప్రభావంతో ఏకధాటిగా వర్షాలు..



- **ఓపెన్ కాస్ట్ గనుల్లోకి చేరిన వరద నీరు.**
- **సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం.**





**మణుగూరు. సెప్టెంబర్ 24(డి డి 9వార్త)**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నాబ్ తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మణుగూరు సింగరేణి ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వర్షపు నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఉపరితల గనుల్లో మట్టిని (OB) తొలగించే పనులు, బొగ్గు ఉత్పత్తి రెండూ నిలిచిపోయాయి. క్వారీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గనుల్లోకి వెళ్ళే దారులు బురదమయంగా మారడంతో రవాణాకు ఆటంకం ఏర్పడింది. షావల్స్, డంపర్ లతో సహా ఇతర భారీ యంత్రాలన్నీ యార్డులకే పరిమితమయ్యాయి.గనులలో నిలిచిన వరద నీటిని బయటకు పంపేందుకు భారీ మోటర్ లను వినియోగిస్తూ సింగరేణి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పూర్తి స్థాయిలో ఉత్పత్తిని పునరుద్ధరించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటడంతో రాగల 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# అడవి తల్లి ఒడిలో.. చదువుల బడి..!

- **మారుమూల గిరిజన గూడాల్లో విద్యా వెలుగులు..**
- **పట్టణ పాఠశాలలకు దీటుగా మామిడిగూడెం చిన్నారుల ప్రతిభ..**
- **నాణ్యమైన విద్యే లక్ష్యం.. ప్రతి గుత్తికోయ బిడ్డ చదువుకోవాలి..**
- **ఉత్తమ ఉపాధ్యాయులే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలి..**
- **మామిడిగూడెం,కొమరం భీమ్‌నగర్‌లో నూతన పాఠశాలలు ప్రారంభం: మంత్రి సీతక్క**

**ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త, సెప్టెంబర్ 24**

అడవి తల్లి ఒడిలో ఉన్న మారుమూల గిరిజన గూడాల్లోనూ చదువుల వెలుగులు విరజిమ్మాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.దేశంలో ఎక్కడ పుట్టినా,ఎక్కడ పెరిగినా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందే హక్కు ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలలు,రహదారులు,విద్యుత్ వంటి సౌకర్యాలు పరిమితంగా ఉన్న అటవీ ప్రాంతాల్లోనూ విద్యకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గురువారం ఏటూరునాగారం మండలం మామిడిగూడెం గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సమకూర్చిన రూ.15 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను,కొమరం భీమ్‌నగర్ కాలనీలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

**గుత్తికోయల బిడ్డలంతా చదువుకోవాలి..!**

మామిడిగూడెం గుత్తికోయ ఆదివాసీ గూడెం అయినప్పటికీ పరిమిత సౌకర్యాల మధ్య విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభ తనను ఎంతో ఆనందానికి గురిచేసిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.తెలుగు,ఆంగ్ల భాషల్లో పాటలు,కథలు, సంభాషణలతో విద్యార్థులు ఆకట్టుకోవడాన్ని ప్రశంసించారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా గిరిజన చిన్నారులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు ఇర్ప మధు, సారంగం సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు.

**దేశానికి ఆదర్శంగా విద్యార్థులు ఎదగాలి..!**

పట్టుదల కలిగిన ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్నే మార్చగలడని మంత్రి సీతక్క అన్నారు.దేశానికి గొప్ప శాస్త్రవేత్తలు, విద్యావంతులు, ఉన్నత వ్యక్తులను అందించే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం సమయాన్ని కేటాయించి,సరైన మార్గదర్శనం అందించే గురువులు వారి జీవితాల్లో శాశ్వత ముద్ర వేస్తారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలని సూచించారు. జిల్లాలో విద్యావ్యవస్థ బలోపేతానికి పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, విద్యాశాఖ అధికారులు చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించి, వారి చదువుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

**అడవిలోనూ అద్భుత ప్రతిభ..!**

అడవుల్లోని గిరిజన గూడాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయడమే కాకుండా,అక్కడి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా విద్యాబోధన సాగాలని మంత్రి సూచించారు.సౌకర్యాలు తక్కువగా ఉన్నాయనే కారణంతో గిరిజన చిన్నారుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదన్నారు.కంటైనర్ పాఠశాలల ద్వారా మారుమూల ప్రాంతాల్లోని చిన్నారులకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పాఠశాలలు భవిష్యత్‌లో మరింత అభివృద్ధి దిశగా ఎదగాలని ఆకాంక్షించారు.

**మామిడిగూడెంలో మరిన్ని సౌకర్యాలు..!**





మామిడిగూడెంలో త్వరలో బోరు మంజూరు చేసి తాగునీటి సదుపాయం కల్పించడంతోపాటు సౌర విద్యుత్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మంజూరైన రహదారుల నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమతులు పొందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.అటవీశాఖ సహకారంతో అంబులెన్సులు,ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించేలా మార్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.రెండు కంటైనర్ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలన్నీ సమకూర్చేలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

**చిన్నారులతో మంత్రి ముఖాముఖి..!**

పాఠశాల ప్రారంభోత్సవం అనంతరం మంత్రి సీతక్క విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు.వారి చదువు,పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు,బూట్లు పంపిణీ చేశారు.అనంతరం చిన్నారులతో కలిసి మంత్రి అల్పాహారం చేశారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటిస్తూ వారి చదువు,భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి,జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు,ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణబాబు, తహసీల్దార్,మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.









## రిమ్స్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

- **పరామర్శించిన రాథోడ్ బాపురావు**
- **కుటుంబని టీఆరెఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్ )**

ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రిలో బజార్హత్నూర్ మండలనికి చెందిన శ్యామ్ రావు గూడా చెందిన చిన్నారి అగ్నిప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన ఇస్రూ నాగుబాయి దంపతులను తమ కుటుంబాన్ని తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు పరామర్శించారు తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆయన బాధిత కుటుంబం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత వారి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు చిన్నారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన , ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తమ పార్టీ తరపున కృషి చేస్తామని పేర్కొన్నారు రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై రాథోడ్ బాపురావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వీరితో పెద్దలు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ వేణు గోపాల్ యాదవ్ మరియు ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మెస్రం దయాకర్ మరియు సీనియర్ నాయకులు అంకుష్, సంతోష్,మాంజిరం తండా మాజీ సర్పంచ్ కైలాష్ సింగ్ టీఆరెస్ పార్టీ సోనాల మండల్ కన్వీనర్ రామయి సదానందం దయాకర్ మరియు గ్రామ పటేల్ గ్రామ పెద్దలు యువకులు టీఆరెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ రేవతి గంగారెడ్డి

**నిజామాబాద్, సెప్టెంబర్ 24 (డీడీ 9 వార్త):**

కమ్మర్‌పల్లి మండలం హాసా కొత్తూరు గ్రామంలో సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి చేతుల మీదుగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తోందని తెలిపారు. పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అందుకోవడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందించడం మంచి నిర్ణయమని పేర్కొంటూ, ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భువనగిరి భాస్కర్ మాట్లాడుతూ గత పదేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పేదలకు తగిన ప్రయోజనం అందలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, జీపీఓ శ్రీకాంత్, వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, జుంబరత్ అశోక్, కనుక నరసయ్య, కల్లెడ కాశవ్వ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్, జిల్లా నాయకుడు పడిగెల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు చిన్న మౌలా శ్రీనివాస్, గోపిడి లింగారెడ్డి, మండపల్లి మహేందర్, గోపిడి రాజేశ్వర్, అందేటి రమేష్, దాశ రాజేశ్వర్, కట్ట లింబాద్రి, జంగం మహేష్, పడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

- **ఆచన్‌పల్లిలో సెక్టార్ స్థాయి పోషణ్ మాసం వేడుకలు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**




పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలను సులభంగా అధిగమించవచ్చని బోధన్ సీడీపీఓ నందిని అన్నారు. బోధన్ మండల పరిధిలోని ఆచన్‌పల్లి పాత జీపీ ప్రాంగణంలో గురువారం సెక్టార్ స్థాయి 'పోషణ్ మాసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలు ప్రతిరోజూ తమకు అందుబాటులో ఉండే ఆకుకూరలు, సహజసిద్ధమైన పోషకాహారాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. లోపపోషణ వల్ల కలిగే అనర్థాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసనలు జరిపించారు. అనంతరం నిర్వహించిన 'వెల్ బేబీ షో' విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మి రామ్మూర్తి, ఊట్పల్లి ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపి లక్ష్మి, సూపర్వైజర్లు ఆసియా, వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు..



## భారత తెలుగు మహాసభలకు రాకేష్ రెడ్డి హాజరు

**నిజామాబాద్, సెప్టెంబర్ 24 (డీడీ 9 వార్త):**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి భారత తెలుగు మహాసభల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆస్ట్రేలియా వెళ్లారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని భారత తెలుగు మహాసభ ప్రతినిధులు, తెలుగు సంఘాల సభ్యులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.

తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న భారత తెలుగు మహాసభల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభిమానులు, ప్రవాస భారతీయులు ఆయనను ఆత్మీయంగా కలుసుకుని స్వాగతం తెలిపారు.

ఆస్ట్రేలియాలో నిర్వహించనున్న మహాసభల కార్యక్రమాల్లో తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధి, తెలుగు ప్రజల ఐక్యతకు సంబంధించిన అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు ప్రతినిధులు పాల్గొననున్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- **ఉషోదయ కళాశాల చైర్మన్ వి. సూర్య ప్రకాశ్**

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారానే పూర్తి ఆరోగ్యం సాధ్యమవుతుందని ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ శ్రీ వి. సూర్య ప్రకాశ్ అన్నారు. బోధన్ పట్టణంలోని కళాశాల ప్రాంగణంలో గురువారం జాతీయ పోషకాహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాలను భాగం చేసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ పోషకాహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు స్వయంగా సిద్ధం చేసిన పలు రకాల పోషకాహార పదార్థాలను ప్రదర్శించి, వాటిలోని విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, శుభ్రతను అలవాటు చేసుకోవాలని సర్పంచ్ కందగట్ల రామచందర్ తెలిపారు. ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ నిత్యం యూనిఫాం ధరించి, పరిశుభ్రంగా బడికి రావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవికుమార్, గ్రామ నాయకులు మల్లెపూల శ్రీనివాస్, గంగాధర్, ఐకేపీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సాధికారతకు ప్రభుత్వం కృషి : అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అందుకోసం రూపొందించిన పథకాలు మరియు చట్టాలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా గురువారం నిజామాబాద్ కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో వృద్ధుల సంక్షేమం మరియు సాధికారత వారోత్సవం - 2026 ప్రారంభ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారికి తగిన గౌరవం అందించడానికి ఇటువంటి వారోత్సవాలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికై ప్రభుత్వం ద్వారా చేపట్టబడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలతో పాటు, వారి రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక చట్టాల వివరాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి డి. సౌందర్య, పర్యవేక్షకులు శ్రీనివాస్, రేఖ, పోలీసు శాఖ నుంచి ఎస్ఐ రాజు పాల్గొని ప్రసంగించారు. జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మాయావార్ రాజేశ్వర్, నారాయణ రెడ్డి, ఫయాజుద్దీన్, వాసవి క్లబ్ ప్రతినిధి రవితో పాటు జిల్లాలోని వివిధ సీనియర్ సిటిజన్ ఫోరమ్స్, అసోసియేషన్లు, ట్రస్టులు, ఫౌండేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎస్టీయూ 80 వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని ఆ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. బోధన్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాల ప్రాంగణంలో ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవ వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రస్తుతం పొందుతున్న పీఆర్సీ, డిఏ, పెన్షన్ వంటి లబ్దిలను సాధించిన ఘనత ఎస్టీయూకే దక్కుతుందన్నారు. ఈ నెల 27న హైదరాబాద్ నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవ వేడుకలకు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ఎడపల్లి ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శివ గణేష్ మండలి వద్ద సామూహిక కుంకుమార్చన

- భక్తిశ్రద్ధలతో లలితా సహస్ర పారాయణము

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బోధన్ పట్టణం జంగం గల్లీలోని శివ గణేష్ మండలి వద్ద గురువారం 11వ రోజు పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు జంగం శివరాజ్ అప్ప వేదమంత్రోచ్చరణల నడుమ కాలనీ మహిళలతో సామూహిక మంగళ గౌరీ కుంకుమార్చన పూజలు జరిపించారు. అనంతరం లలితా సహస్ర పారాయణము, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండలి కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు.



## శోభాయాత్రకు సర్వం సిద్ధం.. సీసీ కెమెరాల నిఘా

- -జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి 3,599 గణనాథులు
- -ఎత్తైన విగ్రహాల ఊరేగింపునకు కొత్త దారి

**నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

గణేష్ నిమజ్జనం నేపథ్యంలో నిజామాబాద్ నగరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలో ప్రతిష్టించిన 5,811 విగ్రహాలలో బుధవారం నాటికి 2,201 నిమజ్జనం కాగా, మిగిలిన 3,599 విగ్రహాలను నేడు నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జన విధులకు 1,300 మంది పోలీసులను కేటాయించారు. సీపీ ఆఫీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 200 సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు. గొడవలకు తావులేకుండా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్‌లలో 572 మందిని బైండోవర్ చేయగా, నిబంధనలు మీరి డీజేలు వాడిన 9 ప్రదేశాల్లో కేసులు నమోదు చేశారు. ప్రధానంగా బాసర, ఉమ్మెడ, వినాయకుల బావి, బోర్గం, జానకంపేట్, బోధన్ పసుపు వాగులలో నిమజ్జన ఘాట్లు సిద్ధం చేశారు. మరోవైపు నగరంలో నిమజ్జన వాహనాలకు రూట్ డైవర్షన్ విధించారు. జానకంపేట్ వద్ద రైల్వే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా 8 అడుగుల కంటే ఎత్తైన వాహనాలను పాత మార్గంలో నిషేధించారు. 8 అడుగుల లోపు విగ్రహాలు పాత మార్గం (నెహ్రూ పార్క్, అర్సపల్లి, జానకంపేట్, నవిపేట్) మీదుగా బాసరకు వెళ్లవచ్చు. 8 అడుగులకు పైగా ఎత్తు ఉన్న విగ్రహాల వాహనాలను పూలాంగ్, ఎన్టీఆర్ చౌరస్తా, ఆర్వోబీ, శివాజీ చౌక్, దుబ్బా, జీజీ కాలేజీ, బైపాస్, డీఎస్ చౌరస్తా, ముబారక్ నగర్, మాక్లూర్, నందిపేట్ మీదుగా ఉమ్మెడ వద్దగల గోదావరి బ్రిడ్జికి లేదా బాసరకు మళ్లించారు. నగర సార్వజనిక్ వినాయక శోభాయాత్ర దుబ్బా చౌరస్తా వద్ద ప్రారంభమై శివాజీ చౌక్, గంజ్, నెహ్రూ పార్క్, పవన్ థియేటర్, ఓల్డ్ టూ టౌన్, కోటగల్లి, పూలాంగ్ చౌరస్తాల మీదుగా వినాయకుల బావి వద్దకు ముగియనుందని అధికారులు తెలిపారు.

## ఎస్సీ స్మశానవాటికకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

**ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 24: (డిడి 9 వార్త న్యూస్):**

సోనాల: ఈరోజు స్థానిక ఎస్సీ స్మశాన వాటికకు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసిన సోనాల గ్రామ సర్పంచ్ *యాల్ల బిందుజ సుధీర్ రెడ్డి కి, ఎస్సీ కమ్యూనిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజల సమస్యను గుర్తించి, స్పందించి, విద్యుత్ సమస్య పరిష్కారానికి సహకరించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.


Resolution :- తీర్మానము :
Gram Panchayat: SONALA
Mandal : SONALA మండలము : సోనాల
Dist. : ADILABAD. జిల్లా: ఆదిలాబాద్.

| Serial No. క్రమ సంఖ్య | Date తేది | Name of Member సభ్యుల పేర్లు | Present / హాజరు Absent / గైర్హాజరు |
| --- | --- | --- | --- |
| 1. | | శ్రీమతి యాల్ల బిందుజ సర్పంచ్ గారు | Present |
| 2. | | శ్రీ తుల శ్రీకాంత్ ఉపసర్పంచ్ గారు | " |
| 3. | | శ్రీ పాముల సంతోష్ కుమార్ సభ్యులు గారు | " |
| 4. | | శ్రీమతి బర్కుంటి వనజ సభ్యురాలు గారు | " |
| 5. | | శ్రీమతి రంగు సంధ్యారాణి సభ్యురాలు గారు | " |
| 6. | | శ్రీమతి మండాడి సుజాత సభ్యురాలు గారు | " |
| 7. | | శ్రీ రామాయి దేవన్న సభ్యులు గారు | " |

Discussion, Resolution చర్చలు, తీర్మానాలు :
తేది 08/09/2026 రోజున ఉదయం 10:00 గంటలకు శ్రీమతి యాల్ల బిందుజ సర్పంచ్ గారి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయములో సమావేశమై ఈ దిగువ చూపిన అంశములపై చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించి తీర్మానించనైనది.
SC Cremitoum Transform

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**పోతంగల్ సెప్టెంబర్ 24(డిడి9 వార్త ):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు, పోతంగల్ లయన్స్ క్లబ్ సభ్యులు సుదాం నవీన్ సుమారు 20 వేల రూపాయల విలువచేసే సౌండ్ సిస్టంను గురువారం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో దీనిని అందించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు సుదాం నవీన్ తెలిపారు. పాఠశాలకు విలువైన సౌండ్ సిస్టం అందించిన సుదాం నవీన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఇదే కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రవీంద్రబాబు విద్యార్థులకు 5,000 రూపాయల విలువచేసే పెన్సిళ్లు, పెన్నులు మరియు ఇతర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల, పోతంగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి నాగయ్య, కోశాధికారి అనిల్ మరియు పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, సుదాం నవీన్ రవీంద్రబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పోతంగల్ గ్రామంలో 'చేయూత' పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలన

**పోతంగల్ సెప్టెంబర్ 24(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) చందర్ నాయక్ పోతంగల్ గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగా వచ్చిన 'చేయూత' పెన్షన్ దరఖాస్తులను మరియు ధృవీకరణ పత్రాలను స్వయంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర వర్గాల వారికి ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగింది దరఖాస్తుదారుల వయస్సు ధృవీకరణ పత్రాలు ఆధార్, రేషన్ కార్డు మరియు వార్షిక ఆదాయ పత్రాలను నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నట్లు అధికారి తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు ఎవరూ జాబితా నుండి తప్పిపోకుండా క్షేత్రస్థాయి రికార్డులను పక్కాగా నమోదు చేసి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని ఆదేశించారు.



## నేటి సాయంత్రం నుంచి వైన్స్, బార్లు బంద్

**నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

గణేష్ నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం మద్యం షాపులను మూసివేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 లోని సెక్షన్ 20(1) ప్రకారం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని రకాల కల్లు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎంఎల్ షాపులు, 2బి బార్లు, క్లబ్బులు, టిడి1, టీఎస్బీసీఎల్ డిపోలు శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు మూసివేసి ఉంటాయని స్పష్టం చేశారు. నిమజ్జనం వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.




## గణనాథుని నిమజ్జన శోభాయాత్ర విజయవంతం చేయాలి

- మధ్యాహ్నం 2 గంటలకు ఏకచక్ర శివాలయం నుంచి గణేశుడి ఊరేగింపు

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 11 రోజులుగా పూజ అందుకుంటున్న గణనాథుని నిమజ్జన శోభాయాత్ర శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బోధన్ సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూజారి లింగం తెలిపారు. గురువారం ఏకచక్ర శివాలయం ప్రాంగణంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14న ఏకచక్ర శివాలయంలో బొజ్జ గణపయ్య విగ్రహ ప్రతిష్టాపన శోభాయమానంగా జరిగిందని పేర్కొన్నారు. 12 రోజుల పూజల అనంతరం ఈ నెల 25న (అనంత చతుర్దశి) మధ్యాహ్నం 2 గంటలకు ఏకచక్ర శివాలయం నుంచి గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కోలాహలంగా ప్రారంభమవుతుందని వెల్లడించారు. అంతకుముందు మధ్యాహ్నం 1 గంట నుంచి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ శోభాయాత్రలో పట్టణ ప్రముఖులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శివాలయం కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ రావ్ పటేల్, సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బీర్కూర్ బుజ్జి, మాసుల శ్రీనివాస్, గుమ్ముల అశోక్ రెడ్డి, బక్కన్న, కడికే శివ, రుద్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## చిన్నపిల్లల ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

- -ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో సీపీ, డీఎంహెచ్ఓ సమీక్ష

**నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి సంఘటన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ చిన్నపిల్లల ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. గురువారం నిజామాబాద్ నగరంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీతో కలిసి ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చిన్నారులకు చికిత్స అందించే ప్రాంతాల్లో అగ్ని ప్రమాద నివారణ, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, విద్యుత్ భద్రతలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సమయాల్లో రోగులను సురక్షితంగా తరలించేందుకు పోలీస్, ఫైర్, వైద్య శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎన్. శుభం ప్రకాష్, జిల్లా ఫైర్ అధికారి టి. పరమేశ్వర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రాజేశ్వర్ రావు, ఇతర ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, చిన్నపిల్లల వైద్యులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి

**పోతంగల్ సెప్టెంబర్ 24 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం లోని రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు సెప్టెంబర్ 30, 2026 ఆఖరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా డిసెంబర్ 1, 2025 నుండి ఆగస్టు 2026 లోపు కొత్త పాస్‌బుక్ పొందిన వారు, ఇంకా నమోదు చేసుకోని రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.నమోదు చేసుకోకపోతే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు వర్తించవు. కొత్త FFS యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయడం వీలుకాదు.మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) లేదా మీసేవ (MeeSeva) కేంద్రంలో చేసుకోవచ్చు.కావలసిన పత్రాలు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్.భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పోతంగల్ మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి.

**ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 24: (డిడి 9 వార్త న్యూస్):**

నేడు సొనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్మ చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ తో కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థిక స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుంటూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక ,వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటాంతాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్ లో ఆశించినంత పంట ఎదుగుదల లేక పోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జి ఓ నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అయన అన్నారు.

కుటుంబ యజమానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. వీరి పిల్లలకు ఉన్నతమైన ఉచిత విద్య, వైద్య సదుపాయాలు అందించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి.



గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయశాఖ వారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యలు జరుగకుండా గ్రామ గ్రామాన అవగాహనా సదస్సులు నిర్వహించాలి. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యల పై, ఆకు కూరగాయల సాగును ప్రోత్సహించే విదంగా మరియు నెలసరి ఆదాయం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటర్ షారుక్ సునీల్ సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.

# మేడ్చల్:గుర్తుతెలియని మృతదేహం.. గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**డీడీ9 వార్త,మేడ్చల్:**

మేడ్చల్ PS పరిధిలోని రేకుల బావి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ 44 పక్కన ఉన్న చిన్న కాలువలో సుమారు 45 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మృతుడి ముఖం గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో వివరాలు తెలియరాలేదు.మృతుడు నల్లటి లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే వెంటనే మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కె. భాను చందర్ కోరారు. సమాచారం కోసం 8712571843 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.






# కట్టమైసమ్మ సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

బోధన్ పట్టణంలోని బాబాగార్డెన్ చౌరస్తాలో ఉన్న కట్టమైసమ్మ ఆలయ 17వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. ఉదయాన్నే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు దర్శనానికి తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సంతరించుకుంది. ఈ వేడుకల్లో పెద్దకాపు సాయిలు, వీవీడీసీ అధ్యక్షుడు గంగాధర్రావు పట్వారీ, కోశాధికారి గామారపేట శ్రీనుతో పాటు మాసుల ప్రసాద్, పెంటయ్య, శ్రీరామ్ సాయిలు, బండారి లింగురం, పోతయ్య, సాయిబాబా, అబ్బులు, బీర్కూర్ అజయ్, కమల శేఖర్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# కోట కే గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 24: (డిడి 9 వార్త న్యూస్):**

సొనాల మండలం లోని కోట కే గ్రామ పంచాయతీ సర్పంచ్ పీష్వే పూజ కోట కే గ్రామ పంచాయితీలోని నూతన కాలనీలో లోవోల్టేజింగ్ సమస్య ఉందని విద్యుత్ శాఖ ఏఈ కి తమ సమస్యను తెలుపగా త్వరలోనే మీ సమస్యను పరిష్కరీతమణి చెప్పి ఈరోజు కోటకే గ్రామ పంచాయతీలో నూతన ట్రాన్స్ఫార్మర్ బిగించిన విద్యుత్ శాఖ ఏఈ జాదవ్ రాజు కి, ఉద్యోగులకు సర్పంచ్ వార్డ్ మెంబెర్స్ , గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు.



# గణేష్ నిమజ్జనంలో అపశృతి...

- **కాలువలో పడిపోయిన కమిండ్ల గణేష్..**
- **పోలీసులు, ఫైర్ సిబ్బందితో గాలింపు**

**మాసాయిపేట , సెప్టెంబర్ 24:**

గణేష్ నిమజ్జన కార్యక్రమంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నిమజ్జనం సందర్భంగా కమిండ్ల గణేష్ ప్రమాదవశాత్తు హల్దీ ప్రాజెక్టు కాలువలో పడిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో గణేష్ కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాగా, గణేష్ ఇటీవలే తన చెల్లెలి వివాహాన్ని జరిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిమజ్జన సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు నామినేషన్

**అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 24: (డిడి 9 వార్త న్యూస్):**

బోథ్ మండల కేంద్రం కి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు కి గురువారం ఆదిలాబాద్ లోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో నామినేషన్ వేయడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవలు చేయనాడానికి కృషి చేస్తా అని తెలిపారు కావున రెడ్ క్రాస్ లో సభ్యత్వం ఉన్నవారు అందరూ ఓటు వేసి గెలిపించాలి అని కోరారు



# లక్కీ డ్రాలో దంపతులకు గణపతి లడ్డూ

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రాలో ఒకే కుటుంబానికి చెందిన దంపతులకు అదృష్టం వరించింది. మండలి నిర్వహించిన మూడు లక్కీ డ్రాల్లో భాగంగా మొదటి డ్రాలో రాధిక, రెండో డ్రాలో ఆమె భర్త పోతారెడ్డిలకు లడ్డూ ప్రసాదం దక్కింది. దంపతులిద్దరికీ వరుసగా లక్కీ డ్రాలో లడ్డూ రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. దీనిని ఆ గణనాథుడి దివ్య కటాక్షంగా భావిస్తూ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించినట్లు దంపతులు తెలిపారు.



# ప్రశాంతంగా వినాయక నిమర్జనం నిర్వహించుకోవాలి: మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

**జవహర్ నగర్ సెప్టెంబర్ 24,(డీడీ9 వార్త):**

తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన విగ్నేశ్వరుని నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ నియర్ రెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం బాలాజీ నగర్ లోని వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు పాటిస్తూ సంతోషంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పోచారం ధ్యాన కేంద్రంలో వ్యకి బలవన్మరణం

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 24(డీడీ9 వార్త ) :**

ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని విపాసన ధ్యాన కేంద్రంలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగుచూసింది. ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమా తెలిపిన వివరాల ప్రకారం..నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన డోంగ్రే అశోక్ (55) తన కుమారుడు రెండేళ్ల క్రితం మృతి చెందడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. మనస్తాపంతో ఇంటి వద్దే ఉంటుండటంతో కుటుంబ సభ్యులు ఈ నెల 16న పోచారంలోని ధ్యాన కేంద్రంలో చేర్పించారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలైనా గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానమొచ్చి తలుపులు పగలగొట్టి పరిశీలించగా, సీలింగ్ ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వయోవృద్ధుల సంక్షేమం, పోషకాహారంపై

# అవగాహన కల్పించాలి

- **అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం, జాతీయ పోషణ్ మాహ్ పోస్టర్ల ఆవిష్కరణ**

**సిద్దిపేట, డీడీ9 వార్త :**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026, 9వ జాతీయ పోషణ్ మాహ్-2026 కార్యక్రమాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి లక్ష్మీ కిరణ్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, పోషణ్ అభియాన్, జిల్లా హెల్ప్ డెస్క్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కులు, ఆరోగ్యం, భద్రత, గౌరవప్రదమైన జీవనంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వారికి చేరువ చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026 సందర్భంగా జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం, సామాజిక భద్రతపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు.అదేవిధంగా 9వ జాతీయ పోషణ్ మాహ్-2026లో భాగంగా జిల్లాలో వివిధ పోషకాహార అవగాహన కార్యక్రమాలు, సమన్వయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పోషకాహారంపై అవగాహన పెంపొందించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, వయోవృద్ధులు సహా అన్ని వర్గాల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు.



# రాజవ్వ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

- **హరీశ్‌రావు ఆదేశాలతో బాధిత కుటుంబానికి తక్షణ సహాయం**

**నంగునూరు, డీడీ9 వార్త :**

కొండమరాజుపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన హరీశ్‌రావు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5 వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇస్కిళ్ల సారయ్య యాదవ్, వార్డు సభ్యులు సిల్వని శ్రీనివాస్, వడితం పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు రాజవ్వ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంపై సమావేశం

**సిద్దిపేట, డీడీ9 వార్త:**

గురువారం రోజున కలెక్టర్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న కార్యక్రమం గురించి సంబంధిత అధికారులతో చర్చించడం మరియు. కార్యక్రమ ఏర్పాట్లు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై మాట్లాటం మరియు చర్చించుకోవడం జరిగింది అని సిద్దిపేట పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బాలరాజు తెలియజేశారు. తదంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు. అర్పించారు.

